ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

ధరణి జోలికొస్తే కాంగ్రెస్‌కు పాతరే..

ఆ పార్టీ నాయకుల వ్యాఖ్యలపై మండిపడుతున్న రైతాంగం

పటేల్, పట్వారీ వ్యవస్థ వద్దంటున్న అన్నదాతలు

ముఖ్యమంత్రి కేసీఆర్ పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతుల భూములకు రక్షణ కల్పిస్తున్నది. దీంతో అన్నదాతలు నిశ్చింతగా ఉన్నారు. ఈ క్రమంలో తాము అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేసి, పాత విధానాన్ని తీసుకొస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధరణి పోతే మా భూములకు రక్షణ ఉండదని, వివరాలు తారుమారవుతాయని ఆందోళన చెందుతున్నారు. కౌలుదారు కాలమ్ గొడవలకు దారి తీస్తుందని మండిపడుతున్నారు. అవినీతికి ఆస్కారముండే పటేల్, పట్వారీ వ్యవస్థ మాకొద్దని తెగేసి చెప్తున్నారు. ధరణి పోర్టల్ జోలికొస్తే కాంగ్రెస్‌కు పాతరేస్తామని హెచ్చరిస్తున్నారు.

ధరణిని తీసేస్తే రైతులకు అన్నీ కష్టాలే..

ధరణిని తీసేస్తే దళారుల రాజ్యం వస్తది. అవినీతి పెరుగుతుంది. రైతులకు అన్నీ కష్టాలే వస్తాయి. రైతుల భూముల బాధలు పోవాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ పట్వారీ వ్యవస్థను తీసేసి ధరణి తీసుకొచ్చిండు. మళ్లీ పట్వారీలు వస్తే రైతుల భూ సమస్యలు మొదటికి వస్తాయి. కౌలుదారులకు కాస్తు కాలంలో అవకాశం ఇస్తే భూ యజమానికి, కౌలుదారులకు కొట్లాటలు తప్పవు. రైతుల సమస్యలు ఎనుకటిలాగే ఉంటాయి. రైతులు ఆఫీసుల చుట్టూ, అధికారుల చుట్టూ చెప్పుల రిగేలా తిరగాలి. లంచాలు లేనిదే పని జరుగదు. అందుకే రైతులంతా ఒక్కటై కేసీఆర్‌ను గెలిపించుకుంటే రైతు బంధు, రైతు బీమా వస్తాయి. భూ సమస్యలు ఉండవు.

– స్వామినాయక్, రైతు, తిరుమలగిరి

ధరణి వద్దంటే దరిద్రం కొనితెచ్చుకున్నట్టే..

ధరణి రాక ముందు భూమి అమ్ము దామన్నా.. కొందామన్నా తీవ్ర ఇబ్బందులు ఉండేటివి. ధరణి వచ్చినంక ఆ సమస్యలు లేవు. భూమి అమ్మితే నిమిషం లోనే పని అవుతున్నది. కొన్నా అంతే టైం పడుతుంది. గతంలో భూమి అమ్మినా.. కొన్నా నెలల తర బడి తిరిగినా పాసు పుస్తకాల్లో మార్పులు జరుగలేదు. అంతేకా కుండా లంచం ఇవ్వకుండా పనులు జరిగేవి కావు. ఇప్పుడు భూమి అమ్మితే అప్పటికప్పుడే పట్టాలో వారి పేర్ల స్థానంలో కొన్నవారి పేర్లు వస్తుండటంతో అవకతవ కలు జరుగడం లేదు. ఇదంతా ధరణి మూలంగానే అయ్యింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని తీసేస్తామంటున్నది. ధరణి పోతే దరిద్రం కొనితెచ్చుకున్నట్టే. ఆ పార్టీ వచ్చేది లేదు.. నుచ్చేది లేదు. కాంగ్రెస్ నాయ కులకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం. కేసీఆర్‌ను మరోసారి సీఎంగా చూడాలనేది రైతుల లక్ష్యం.

– అమగోతు రవీందర్, పులగంబండ తండా, నేరేడుచర్ల మండలం

ధరణి ముద్దు.. దళారీ వద్దు

ధరణి అమలు చేయడంతో ఎంతో మంది రైతులు తమ పొలాలను తమ వారసులకు తక్కువ సమయంలో మార్పిడి చేసుకున్నారు. ధరణి పోర్టల్‌తో రిజిస్ట్రేషన్ చేసేందుకు ఏర్పడిన దళారీ వ్యవస్థ రూపుమాసిపోయింది. అటువంటి ధరణిని తీసేసి తిరిగి దళారీ వ్యవస్థకు ప్రాణం పోసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెప్పేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. రైతుల సమస్యలు తీర్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతుగా నిలుస్తారు.

– బట్టు పూర్ణచందర్‌రావు, రైతు, నల్లబండగూడెం (కోదాడ రూరల్)

ధరణి ఎత్తేస్తే రైతులకు ఇబ్బందులే..

సీఎం కేసీఆర్‌కు రైతుల సమస్యల మీద పూర్తి అవగాహన ఉన్నది. వ్యవసాయ భూములను ధరణిలో పొందుపర్చడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతున్నది. తమ భూములకు భద్రత ఉంటుంది. గతంలో పటేల్, పట్వారీ వ్యవస్థ, వీఆర్వో వ్యవస్థలు ఉన్న సమయంలో రికార్డులో చాలా అవకతవకలు జరిగేవి. వాటిని సరి చేసుకోవడానికి ఆఫీసుల చుట్టూ తిరిగేది. రకరకాల వివరాలు నమోదు చేయాల్సి వచ్చేది. తెలంగాణ రాష్ట్రం వచ్చినంక ధరణి పోర్టల్ తీసుకురావడంతో ఆ సమ స్యలన్నీ పోయాయి. కాంగ్రెస్ నాయకులు ధరణిని తీసేసి మళ్లీ పాత వ్యవస్థలను తీసుకురావాలని చూడడం మంచిది కాదు. ధరణిని ఎత్తేస్తే తిరిగి దళారుల రాజ్యం వచ్చే అవకాశం ఉన్నది. రైతులు ఇబ్బందుల పాలవుతారు.

– కందుల వెంకన్న, రైతు, కందిబండ, మేళ్లచెర్వు మండలం

ధరణి తీసేస్తామనడం అవివేకం

గతంలో రైతులు తమ భూములు తన పేరుపైనే ఉన్నాయా? అని అప్పుడప్పుడు చూసుకోవాల్సి వచ్చేది. ఎందుకంటే అప్పట్లో కొంతమంది అధికారులు పైసలిస్తే ఏ పనైనా చేసేవారు. దీంతో రైతులు అనేక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. ఆ బాధలను తొలగించాలనే సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకొచ్చారు. అది వచ్చిన తర్వాత రైతులు చింత లేకుండా వ్యవసాయ పనులు హాయిగా చేసుకుంటున్నారు. ధరణిలో రైతుల భూముల వివరాలు నమోదైన తర్వాత ఎవరూ ఏమీ చేయలేరు. భూమి పట్టా మార్పిడి చేయాలంటే సదరు రైతు వేలిముద్ర వేయా ల్సిందే. కానీ.. కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తే ధరణిని తీసేస్తామంటున్నారు. అన ర్హదారు కాలం పెడతామంటే మళ్లీ ఎనుకటి రోజుల్లోకి వెళ్లబోతున్నాం. అంటే చేయి తడపందే పనులు సాగని పరిస్థితి వస్తుందన్నమాట. గతంలో భూమిని కొనుగోలు చేసిన రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే రోజంతా వెచ్చించి కొందరికి డబ్బులు ముట్టజెప్పితే కానీ పని అయ్యేది. అక్కడ డాక్యుమెంట్లు తెచ్చి తాసీల్దార్ కార్యాలయానికి నెలల తరబడి తిరిగి ముడుపులు అందిస్తే కానీ భూమి మన పేరుపైకి మారేది. ధరణి వచ్చిన తర్వాత అటువంటి పరిస్థితి పోయి 15 నిమిషా ల్లోనే పని పూర్తి కావడంతోపాటు ఆన్‌లైన్‌లో కూడా నమోదవుతుంది. పైగా ఎవరికీ పైసా ఇవ్వ న్నక్కర్లేదు. ఇంత మంచి పోర్టల్‌ను తీసేస్తామనడం కాంగ్రెస్ నాయకుల అవివేకం. కాబట్టి రైతులు ఎవరికి ఓటెయ్యాలో ఆలోచించాలి.

– పడిగపాటి నర్సింహారెడ్డి, రైతు, పరిడ్జిగూడెం, గరిడేపల్లి మండలం

విద్యుత్ కోతలు.. నాలుగైదు గంటల కరెంటు సరఫరా.. రాత్రివేళల్లో పొలాల వద్ద పడిగాపులు.. మోటరు వేసేందుకు వెళ్తే పాము, తేలుకాటుకు మృత్యువాత.. కరెంట్ కోసం ఆందోళనలు, కాల్చులు, మరణాలు.. ఇవీ కాంగ్రెస్ పాలనలో దుస్థితి. వీటన్నిం టినీ రూపుమాపి సీఎం కేసీఆర్ స్వరాష్ట్రంలో వెలుగులు నింపారు. ఇది ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ రైతులపై కక్ష పెంచుకున్నది. వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలంటూ అన్న దాతకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నది. నిరంతర కరెంట్ అసవరం లేదని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నది. ఇన్ని డ్రామాలు ఆడుతున్న హస్తం పార్టీ.. అధికారంలోకి వస్తే తమ పరిస్థితి ఏంటని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కారు చీకట్లేనని, మళ్లీ పాత రోజులు పునరావృతం అవుతాయని భగ్గుమంటున్నారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్‌ను ఆదిలోనే బొంద పెడుతామని, ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తామని చెప్తున్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే కటిక చీకట్లే..

రైతుల బతుకును అంధకారం చేసే కుట్రలను తిప్పికొడుతాం

3గంటల కరెంటుతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి

కాంగ్రెస్ పార్టీ వ్యవసాయానికి 3గంటల కరెంటు సరిపోతుందంటున్నది. 3గంటల కరెంటు ఇవ్వడం వల్ల మోటర్లు ఒకేసారి ఆన్ చేస్తే ట్రాన్స్‌ఫార్మర్ల మీద లోడు పడి కాలిపోయే ప్రమాదం ఉంది. 10హెచ్‌పీ మోటర్లు వాడితే భూగర్భ జలాలు అడుగంటిపోయే పరిస్థితి ఉంటుంది. దీంతో తొందరగా మోటర్లు కాలి పోతాయి. దీని వల్ల ఒక్కో రైతుకు రూ.30వేల నుంచి 40 వేల రూపాయల వరకు నష్టం వస్తుంది. రాత్రివేళల్లో కరెంటు ఇస్తే రైతులు బావుల కాడికి పోయి పాములు, తేలు కాటుకు గురై ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంటుంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యవసాయం మీద అవగాహన లేకుండా ఇలాంటి హామీ ఇవ్వడం రైతులకు నష్టదాయకం. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్న 24గంటల కరెంటుతో రైతులు ఇష్టమొచ్చిన సమయంలో పొలానికి నీళ్లు పెట్టుకుంటారు.

– రవినాయక్, హనుమతండా (సూర్యాపేట రూరల్)

కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు వచ్చినట్టే..

నేను 50 ఏండ్ల నుంచి వ్యవ సాయం చేస్తున్నా. రైతులకు మేలు చేసిన నాయకులెవరినీ చూడలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కరెంట్ కష్టాలు తీరాయి. రెతులెప్పుడూ ఇంత సంతో షంగా వ్యవసాయం చేసుకో లేదు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ సరిగ్గా లేక ఇబ్బందులు పడ్డాం. లో ఓల్టేజీతో మోటర్లు కాలి పోయి నీళ్లు అందక సగం పొలం ఎండిపోయేది. చేనుకు నీళ్లు అందించేందుకు చానా అవస్థలు పడేటోళ్లం. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక పగటి పూటనే నాణ్య మైన కరెంట్ అందించడంతో ఏ ఇబ్బందీ లేకుండా పంటలు మంచిగా పండించుకుం టున్నాం. ఇప్పుడు కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు చాలంటున్నారు. వారి మాయమాటలు నమ్మితే రైతులు కష్టాలు కొని తెచ్చుకున్నట్టే. మాకు 24గంటల కరెంట్ అందించే బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలి.

– గాయం వెంకట్‌రెడ్డి, రైతు, మఠంపల్లి

కాంగ్రెస్ వస్తే మా బతుకులు ఆగమే

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుల బతుకులు ఆగమే. వ్యవ సాయానికి 24గం టల కరెంట్ ఆగి పోయి మూడు గంటలు వస్తుంది. దాంతో రైతులతో పాటు సామాన్య ప్రజల బతుకులు కూడా ఆగమై తాయి. కేసీఆర్ సార్ వచ్చాక ఇండ్లకు, వ్యవసా యానికి నాణ్యమైన 24గంటల కరెంట్ సక్రమంగా వస్తుంది. ఒకవేళ కాంగ్రెస్ వస్తే తెలం గాణలో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తప్పవు. ఇప్పుడు 24గంటల కరెంట్‌తో వ్యవసాయాన్ని సంతోషంగా పండుగలా చేసుకుంటున్నాం. మూడు గంటల కరెంట్ వస్తే మళ్లీ రైతు బతు కులు చీకటిమయంగా మారి దుర్భరమైన జీవితం అనుభవిం చాల్సి వస్తుంది. రైతుల పట్ల వివక్ష చూపుతున్న నాయకులు మనకు వద్దు.. 24గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలి.

– ఉయ్యాల వెంకన్న, రైతు, కాసర్లపహాడ్, అర్వపల్లి మండలం

మూడు గంటల కరెంటుతో పంటలు ఎండుడే..

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోత లతో నానా ఇబ్బందులు పడ్డాం. బావుల్లో నీళ్లున్నా ఎకరం పొలం పారుడే కష్టంగా ఉండేది. తెలం గాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ 24గంటల విద్యుత్ ఇస్తు న్నారు. నాణ్యమైన కరెం ట్‌తో సంతోషంగా సంవ త్సరంలో రెండు పంటలు పండించుకుంటున్నాం. నేను 5హెచ్‌పీ మోటరుతో వ్యవసాయం చేస్తున్నా. కాంగ్రెస్ నాయకులు 10హెచ్‌పీ మోటర్లు పెట్టా లంటున్నారు. అది సాధ్యం కాదు. ఖర్చు ఎక్కువ అవుతుంది. బోర్లు ఎండిపోయే పరిస్థితి వస్తది. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే మనమంతా ఆగమాగమై అవస్థల పాలు కావాల్సి వస్తుంది. మూడు గంటల కరెంట్ ఇస్తే నీళ్లు సరిపోక పంటలు ఎండిపోతాయి. రైతు లకు కరెంట్ కష్టాలు మళ్లీ మొదలవుతాయి. ఇబ్బందులు పెట్టే కాంగ్రెస్ వాళ్లను నమ్మకుండా మంచి చేసే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకుందాం.

– ధరావత్ రాజు, నర్సింహులగూడెం, నాగారం మండలం

3గంటల కరెంటుతో వ్యవసాయాన్ని బంద్ పెట్టడమే

మూడు గంటల కరెంటు ఇస్తే వ్యవసాయాన్ని బంద్ పెట్టడమే మంచిది. గతంలో ఉదయం, రాత్రి కరెంటుతో ఎన్నో ఇబ్బందులు పడ్డాం. కొంత పొలం తడిసి, మరికొంత ఎండి ఎవరికీ చెప్పుకోలేక బాధపడిన రోజులు గుర్తుకొస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ అందిస్తున్న 24 గంటల నాణ్యమైన కరెంటుతో సంతోషంగా పంటలు పండించుకుంటున్నాం. ఇప్పుడు 10 హెచ్‌పీ మోటర్లతో మూడు గంటల కరెంటు చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్తున్న మాయమాటలను నమ్మడానికి రైతులు సిద్ధంగా లేరు. 3 గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి. రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు.

– గడిపూడి శ్రీకాంత్, రైతు చిమిర్యాల (కోదాడ రూరల్)

10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే అయ్యే పనేనా..

కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంట్ సరిపోద్ది అంటున్నరు. దాంతో పొలాలు పారుతయా? అసలు మూడు గంటలకు చిన్న మడైనా తడు స్తదా. మాటలతోని ఎవుసం సాగదు. గతంలో వాళ్లు అధికారంలో ఉన్న ప్పుడు కరెంట్ ఎట్లుందనేది మర్చిపోయినమా. రేయింబవళ్లు పొలాల కాడనే సరిపోయేది. అర్ధగంటలో ఐదు సార్లు పోయిబవ్చేది. ఎన్ని బాధలు పడ్డమో రైతులందరికీ ఎరుకనే. ఇప్పుడు కూడా వాళ్ల పద్ధతి మార్చుకోకుండా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నరు. అసలు వ్యవ సాయం చేసినోళ్లైతే ఎన్ని గంటల కరెంట్‌కు ఎంత తడుస్తదనేది తెలి సేది. కానీ.. వాళ్లకు అవి పట్టవు. వాళ్లకు కావాల్సింది కేవలం అధికా రమే. అందుకే దిగజారుడు మాటలు మాట్లాడుతున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే ఊరికే అయ్యేపనేనా. దానికి ఎంత ఖర్చు అయి తది. ఎవరు భరించాలే. అంతజేసినా సక్కంగా పారుతయా అంటే అదీ లేదు. 10 హెచ్‌పీ మోటర్లు రెండు, మూడు గంటల్లోనే బోరు, బావుల్లో నీటిని మొత్తం తోడిపోస్తయ్. తర్వాత మోటర్లు బంద్ చేయాలి. అంటే నీళ్లు ఎప్పుడు అయిపోతయా అని చూసుకుంటూ కూర్సోవాలి. అయ్యన్నీ అయ్యే పనులేనా. ఇప్పుడు 24 గంటల కరెంట్ ఏ ఇబ్బందీ లేకుండా వస్తుంది. ఈసారి సాగర్ నీళ్లు రాకపోయినా బోర్లు, బావుల్లోని నీటితో ఎటువంటి ఇబ్బంది లేకుండా పొలాలు పారించుకున్నం. మంచి దిగుబడులు వచ్చినయ్. ఇప్పుడు యాసంగి పంటకు కూడా నార్లు పోసుకున్నం. అంతా సజావుగానే సాగుతుంది. అందుకే రైతులు ఓటు వేయడానికి ముందు ఆలోచించుకోవాలి. ఎవరికి ఓటేస్తే మేలు జరు గుద్దో వారికే వేయాలి.

– అమవరపు లచ్చయ్య, రైతు, రాయినిగూడెం, గరిడేపల్లి మండలం

కాంగ్రెసోళ్లు వస్తే కరెంట్ ఆగమే..

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పాలనలోనే రైతులు సంతోషంగా ఉన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్‌తో ఎవుసం సంబురంగా చేసుకుంటున్నం. ఇప్పుడు కాంగ్రెస్ మూడు గంటల కరెంట్ అంటున్నది. ఆ కరెంట్‌తో పొలం పారుతదా? ఎందుకా కరెంట్.. వాళ్లకేం పనిలేదా మా రైతుల మీద పడ్డరు. కాంగ్రెసోళ్లు వస్తే కరెంట్ ఆగం కావడమే అయితది. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేసింది. రైతుల వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడితేనే నిధులు ఇస్తామని, లేదంటే ఇవ్వమని చెప్పినా కేసీఆర్ మాకు అండగా నిలిచిండు. కేంద్రం నిధులు ఇవ్వకున్నా పర్వాలేదు.. రైతులను ఇబ్బంది పెట్టలేమని ఖరాకండీగా చెప్పి ఆదుకున్నరు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలి.

– కర్నం అరవింద్, బక్కయ్యగూడెం, నేరేడుచర్ల మండలం

10హెచ్‌పీ మోటర్లు కాంగ్రెస్ కొనిస్తదా..?

పదేండ్ల కిందట పంటల సాగంటే మస్తు ఇబ్బంద య్యేది. నాడు కరెంటు లేక చానా ఇబ్బంది పడేది. వర్షాలు పడితే పంటలు వేసేది. లేకపోతే తక్కువ పెట్టేది. సీఎం కేసీఆర్ వచ్చిన తరువాత పంటలు మంచిగా పండుతున్నాయి. రైతుబంధు, 24 గంటల కరెంటుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. పదేం డ్లుగా లాభసాటి వ్యవసాయం చేసుకుంటున్నం. ఇప్పుడు కాంగ్రెసోళ్లు అధికారంలోకి రావడానికి ఏదేదో చెప్తున్నారు. ఆ పార్టీ పెద్ద లీడర్లు వ్యవ సాయానికి మూడు గంటల కరెంటు చాలంటున్నారు. 10 హెచ్‌పీ మోటరు పెట్టాలంటున్నారు. అంత పెద్ద మోటరు కొనుడు రైతుల వల్ల కాదు. మరి ఆ మోటర్లను కాంగ్రెస్ నాయకులు కొనిస్తరా? చెప్పాలి. మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ మాకొద్దు. 24 గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వదులుకోం.

– నవీన్‌రెడ్డి, రైతు, హుజూర్‌నగర్